తెలంగాణ ప్రభుత్వం

పౌరసరఫరాల శాఖ

కమీషనర్ పౌరసరఫరాల,

కార్యాలయం, హైదరాబాద్

మెమో సంఖ్య:IT-2/2196/2025 తేది:12.1.2025

**విషయం:** పౌరసరఫరాల శాఖ - కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు మంజూరు చేయుట - ఉత్తర్వులు జారీ చేయుట.

**నిర్దేశము:** 1. మెమో నెం. 653/మండల్స్/A1/2014, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ (RD.I) Dt: 10.10.2014.

2. మెమో నం.900/CS-I- CCS/2014CAF&CS విభాగం, తేదీ 28.11.2014.

3. G.O. Rt. No.1071, G.A. (క్యాబినెట్) Dept. తేది :8.8.2024.

4. మెమో. నం.1784/CS. I-CCS/2024 తేదీ: 11.01.2025 వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం & పౌర సరఫరాల (CS.I.CCS) విభాగం

ఆహార భద్రత (రేషన్) కార్డుల మంజూరుకై దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న వినతులను పరిష్కరించే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఒక ముఖ్యమైన అడుగు వేసింది. నిర్దేశము 3 లో ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా, కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డుల జారీకి సంబంధించిన అర్హత ప్రమాణాలు మరియు విధానాలను పరిశీలించడానికి మరియు సిఫార్సు చేయడానికి ప్రభుత్వం క్యాబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది, దీనిని మంత్రి మండలి 04.01. 2025 న ఆమోదించింది.

నిశితంగా పరిశీలించిన తర్వాత, పైన ఉదహరించిన నిర్దేశము 1 మరియు 2 లో జారీ చేసిన అర్హత ప్రమాణాల ఉత్తర్వుల ప్రకారం, కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డుల జారీకి సంబంధించిన అర్హత ప్రమాణాలను ప్రభుత్వం ఆమోదించింది.

**కొత్త ఆహార భద్రత కార్డుల జారీకి సంబంధించిన విధి విధానాలు:**

1. కుల గణన (SEEEPC) సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా జిల్లా కలెక్టర్‌లకు/ GHMC కమిషనర్ కు క్షేత్రస్థాయి పరిశీలన కోసం పంపబడును.
2. మండల స్థాయిలో ఎంపిడిఓ/ ULBలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులు.
3. జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) / DCSO పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారు.
4. ముసాయిదా జాబితాను గ్రామసభ మరియు వార్డు సభ లో ప్రదర్శించి, చదివి వినిపించి, చర్చించిన తరువాత ఆమోదిస్తారు.
5. గ్రామసభ లేదా వార్డు సభల ద్వారా ఆమోదించబడిన లబ్దిదారుల అర్హత జాబితాను మండల / మున్సిపల్ స్థాయి లో ఇచ్చిన లాగిన్ లో నమోదు చేసి జిల్లా కలెక్టర్ /GHMC కమీషనర్ లాగిన్ కు పంపాలి .
6. ఆ విధంగా పంపిన జాబితాను జిల్లా కలెక్టర్/ GHMC కమిషనర్ పరిశీలించి సంతృప్తి చెందితే కమిషనర్(CCS) లాగిన్ కి పంపాలి.
7. ఇట్టి ఫైనల్ లిస్ట్ ప్రకారం, CCS కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తారు.
8. అర్హత కలిగిన వ్యక్తి ఒకే ఒక్క ఆహార భద్రత (రేషన్) కార్డులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

9. ఆహార భద్రత (రేషన్) కార్డులలో సభ్యుల చేర్పులు మరియు తొలగింపులు చేయాలి.

10. కొత్త ఆహార భద్రత కార్డుల జారీకై, క్షేత్రస్థాయి పరిశీలనకు నమూనా అనుబంధం -1 చూపనైనది.

నిర్దేశము 4 లో జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా, జిల్లా కలెక్టర్లు / GHMC కమిషనర్ పైన పేర్కొన్న సూచనలను పాటించాలని కోరనైనది, తద్వారా అర్హత ఉన్న కుటుంబాలు తేది :26.1.2025 నుండి కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులను పొందుతారు.

సంతకం /-

**జత:** నిర్దేశము 1, 2, 4 మరియు అనుబంధం -1

కమీషనర్, పౌరసరఫరాలు

సమస్త జిల్లా కలెక్టర్లు / GHMC కమిషనర్ వారికి

**ప్రతులు:**

సమస్త అదనపు కలెక్టర్లు (రెవిన్యూ)

సమస్త జిల్లా పౌరసరఫరాల అధికారులకు

గౌరవ పౌరసరఫరాల శాఖ మంత్రి గారి ఓ.యస్.డి వారికి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి అంతరంగిక కార్యదర్శి వారికి

స్టాక్ ఫైల్/ స్పేర్ కాపీలు.

// సాక్షాన్కనము //

సహాయ కమీషనర్ –IT